క్లుప్తంగా

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి



జనగామ రూరల్: డిసెంబర్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ అన్నారు. జిల్లా కోర్టు జ్యుడిషియల్ ఆఫీసర్లతో మంగళవారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శశి, అడిషనల్ జూనియర్స్ జడ్జి సందీప తో లోక్ అదాలత్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేషనల్ లోకల్ పురస్కరించుకొని బుధవారం నుంచి ప్రతిరోజు ఫ్రీ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థికి గోల్డ్ మెడల్



జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు. ఎస్‌జీఎఫ్‌ఐ అండర్–19 విభాగంలో ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన సెపక్ తక్రా ఎం.శ్రీకాంత్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా జనగామ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రవీందర్ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ బాబు, కోఆర్డినేటర్ వీరస్వామి, పీడీ రాజు విద్యార్థిని అభినందించారు.

రాకపోకలకు అంతరాయం



పాలకుర్తి టౌన్: మండలంలోని వల్మిడి, ముత్తారం గ్రామాల మధ్య గత 35 సంవత్సరాల క్రితం వాగుపై నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరి మంగళవారం ఒక్కసారిగా కూలింది. దీంతో గుంత ఏర్పడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బ్రిడ్జి పునర్‌నిర్మాణ పనులు చేపట్టాలని, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా తాత్కాలికంగా రోడ్డు నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు

కేసీఆర్ హయాంలోనే దేవాలయాల అభివృద్ధి



చిల్పూరు: కేసీఆర్ హయాంలోనే దేవాలయాలు అభివృద్ధి చెందాయని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలో ఇటీవల నిర్మించిన భక్తమార్కండేయ స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ అర్చకులు కర్ణాకర్‌శర్మ వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ రాజన్‌బాబు, మంద రాజమౌళి, రాంబాబు, సత్యనారాయణ, గుర్రపు రమేశ్, భీములు, రాములు, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'యాంటీబయాటిక్స్ ఎక్కువగా తీసుకోవద్దు'



జనగామ రూరల్: ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువగా యాంటీబయోటిక్స్ మందులు వాడుతున్నారని, దీంతో జబ్బులు వచ్చే అవకాశం ఉందని డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్ రావు అన్నారు. మంగళవారం ప్రపంచ యాంటీ బయోటిక్స్ వారోత్సవాల సందర్భంగా పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ప్రజలు అత్యవసర సమయంలో మాత్రమే వైద్యుడి సూచన మేరకు ఆయా మందులు తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు.

డాటా ఎంట్రీ ఆపరేటర్ అభ్యర్థుల తుది జాబితా

జనగామ రూరల్: డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి అర్హత కలిగిన అభ్యర్థుల తుది జాబితా వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నోటిఫికేషన్‌కు సంబంధించిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాలు కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సెలక్ట్ చేసినట్లు తెలిపారు. జాబితాలో పేరు వచ్చిన అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, కంప్యూటర్ బేస్డ్ పరీక్ష నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

కూలితేనే కడతారా..?

- ప్రమాదకరంగా మారిన వాటర్ ట్యాంక్
- శిథిలావస్థకు చేరడంతో ఆందోళనలో స్థానికులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

జఫర్‌గఢ్: కొన్నేళ్ల క్రితం మండల కేంద్రం శివారులో మాల్యగుట్టపై నిర్మించిన ఓహెచ్‌ఆర్ వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. జఫర్‌గఢ్ గ్రామంతోపాటు శివారు గ్రామమైన వడ్డెగూడెం వాసులకు తాగునీరు అందించేందుకు కొన్నేళ్ల క్రితం మాల్యగుట్టపై వాటర్ ట్యాంక్‌ను నిర్మించారు. ఈ వాటర్ ట్యాంక్‌కు కొద్ది దూరంలో గుట్ట దిగువన పెద్ద చెరువు కింద బావిని నిర్మించారు. ఈ బావి నుంచి మాల్యగుట్టపై ఉన్న వాటర్ ట్యాంకులో నీటిని నింపి గ్రామానికి తాగునీరు అందిస్తున్నారు. ఈక్రమంలో వాటర్ ట్యాంక్ ప్రస్తుతం దెబ్బతిని శిథిలావస్థకు చేరుకుంది. ట్యాంక్ చుట్టూ పగుళ్లు రావడంతోపాటు ట్యాంక్ లోపలి భాగం దెబ్బతింది. పై పెచ్చులు ఊడిపోయాయి. దీంతో వాటర్ ట్యాంక్ ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా రెండు గ్రామాల ప్రజలకు నీటిని అందిస్తుండడంతో ట్యాంక్ కూలిపోకముందే కొత్త ట్యాంకు నిర్మించాలని గ్రామ పంచాయతీ పాలకులతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి గ్రామస్తులు పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఇదే విషయాన్ని ఇటీవల గ్రామాభివృద్ధిపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి కూడా గ్రామస్తులు తీసుకెళ్లారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి కొత్తగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్

ప్రతిపాదనలు పంపించాం..

మాల్యగుట్టపైనున్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుందని తెలిసి ఆరుమాసాల క్రితమే రెండు కొత్త ట్యాంకుల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. లక్ష 20 వేల లీటర్లు, 60 వేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం నుంచి మంజూరు వచ్చిన వెంటనే పనులు చేపడతాం.

– సుకన్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

నూతన ట్యాంక్ నిర్మించాలి



ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ కూలేందుకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం ఈ వాటర్ ట్యాంక్ ద్వారా జఫర్‌గఢ్, వడ్డెగూడెం గ్రామాలకు తాగునీరు అందుతుంది. కొత్త ట్యాంక్‌ను నిర్మించడంతోపాటు శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను తొలగించాలి.

– తోట రమేశ్, వడ్డెగూడెం వాసి

ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

- మోకు కనకారెడ్డి



సింగరాజుపల్లిలో సీపీఎం మహాసభలో జిల్లా నాయకులు

దేవరుప్పుల : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని సింగరాజుపల్లిలో సీపీఎం 5వ మహాసభ పురస్కరించుకొని అల్లూరి సెంటర్‌లో ఎర్రజెండా ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశానికి రెడ్డిరాజుల నారాయణ అధ్యక్షత వహించగా కనకారెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరు గ్యారంటీల ప్రచారం తప్ప మౌలిక వసతులు కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మోదీ, రేవంత్‌రెడ్డి పేదలకు బాసటగా నిలిచే పథకాల అమలులో వైఫల్యమయ్యారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేశ్, జోగు ప్రకాశ్, రమేశ్, సోమన్న, నాగయ్య, దాసగాని సుమ, సీఐటీయూ(జీపీ) జిల్లా అధ్యక్షుడు వెంకన్న, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. సీపీఎం మండల కార్యదర్శిగా నీర్మాలకు చెందిన ఇంటి వెంకట్‌రెడ్డి ఎన్నికైనట్లు మోకు కనకారెడ్డి ప్రకటించారు. కార్యవర్గ సభ్యులుగా గడ్డం యాదగిరి, బత్తిని వెంకన్న, కొప్పుల ఉప్పలయ్య, రెడ్డిరాజుల నారాయణ, దాసగాని సుమ, ఐలాపురం నర్సమ్మ, పయ్యావుల బిక్షపతి ఎన్నికయ్యారని తెలిపారు.

సీపీఎంను బలోపేతం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రజల అండదండలతో సీపీఎంను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండలంలోని ఇప్పగూడెంలో సీపీఎం మండల కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాజు మాట్లాడారు. సీపీఎం జిల్లా మహాసభలను డిసెంబర్ 27, 28తేదీల్లో ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేశ్, నాయకులు యాకయ్య, ఉప్పలయ్య, రాజు, భాస్కర్, మోహన్, ఐలయ్య, మహేందర్, రాజు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు..



బచ్చన్నపేటలో అరెస్టయిన నాయకులు



పాలకుర్తి టౌన్: పోలీస్‌స్టేషన్‌లో నాయకులు

బచ్చన్నపేట: హనుమకొండలో సీఎం రేవంత్‌రెడ్డి సభ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్బంధాలతో ప్రజాస్వామిక ఆంక్షలను అణిచివేయలేరని అన్నారు. ఎస్సీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడకుండా హక్కుల సాధనకు నాయకులు కృషి చేయాలని కోరారు.

నియంత పాలన..

చిల్పూరు: ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గం కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో శ్రీపతిపల్లిలో మనోజ్‌రెడ్డిని చిల్పూరు పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు.

గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

కొడకండ్ల: హనుమకొండలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో మండలంలోని గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. గిర్నితండాకు చెందిన అభిమన్‌గాంధీనాయక్, జీబీతండాకు చెందిన గుగులోత్ వీరేష్‌నాయక్‌లను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు.

పాలకుర్తి టౌన్: సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో మంగళవారం బీఆర్‌ఎస్ మాజీ ప్రజాప్రతినిధులను పోలీసులు ముందుదస్తుగా అరెస్టు చేశారు. దుబ్బతండా మాజీ సర్పంచ్ బాలునాయక్, కొడకండ్ల మార్కెట్ మాజీ డైరెక్టర్ దేవానాయక్, ముత్తారం మాజీ సర్పంచ్ కల్వాల భాస్కర్‌రెడ్డిలు అరెస్టయిన వారిలో ఉన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

హనుమకొండలో మంగళవారం నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. కార్యకర్తలు వెళ్తున్న వాహనాలకు ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ, పార్టీ ముఖ్య నేతల పేర్లతో నినాదాలు చేస్తూ తరలివెళ్లారు.

– సాక్షి నెట్‌వర్క్



బచ్చన్నపేటలో జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి



చిల్పూరు: పల్లగుట్ట నుంచి తరలి వెళ్తున్న మహిళలు

అరెస్టు చేసిన లగచర్ల గిరిజనులను విడిచిపెట్టాలి

జనగామ రూరల్: లగచర్ల ఘటనలో అక్రమంగా అరెస్టు చేసిన గిరిజనులను వెంటనే విడిచిపెట్టాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ పర్యటన నేపథ్యంలో జనగామలో ముందస్తు అరెస్టు చేసిన లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లగచర్ల ఘటనను తెలంగాణ సమాజం ముక్త కంఠంతో ఖండిస్తున్నట్లు తెలిపారు. లగచర్లలో పెట్టిన ఫార్మ కంపెనీ ప్రపోజల్‌ని వెనక్కి తీసుకోవాలన్నారు. గిరిజనుల నుంచి లాక్కున్న భూములను తిరిగి ఇవ్వాలని కోరారు. అక్రమంగా అరెస్టు చేసిన గిరిజనులను విడిచిపెట్టాలన్నారు. అమెరికా ప్రెసిడెంట్ కంటే ఎక్కువ బందోబస్తీతో రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన ఉందని ఎద్దేవా చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

జనగామ రూరల్ : 2019 డిసెంబర్ నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలను ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఆర్టీసీ డిపో ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు విధించిందన్నారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యకర్తలకు అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ కార్మికులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇంతవరకు హామీని అమలు చేయలేదన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని పరిష్కరించి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిపో మేనేజర్‌కు అందించారు. కార్యక్రమంలో సతీష్, ఆనందం, ప్రశాంత్, వడ్డేపల్లి బ్లెస్సింగ్, మల్లేష్, రాజ్, వెంకటేష్, మునీర్, ఉపేందర్, శివ, శ్రీను, రమేష్, మల్లేష్, ఉమేందర్, పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇంట్లో చోరీ

రఘునాథపల్లి: రఘునాథపల్లి మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ఇంట్లో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారి పక్కనే జన సంచారం ఉండే రాంబాబు ఇంట్లో చోరీ జరగడం విస్మయం కలుగుతోంది. స్థానికుల కథనం ప్రకారం.. రాంబాబు కొన్నాళ్లుగా కుటుంబంతో కలిసి హనుమకొండలో నివాసం ఉంటున్నారు. సోమవారం రాత్రి 10 గంటల వరకు రఘునాథపల్లిలోని ఇంట్లోనే పార్టీ నాయకులతో గడిపి ఇంటికి తాళం వేసి హనుమకొండకు వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు తాళం పగులగొట్టి ఇంట్లో దూరి డాక్యుమెంట్లు, విలువైన టీవీ, వాచ్ అపహరించారు. ఇంటి తాళం పగుటగొట్టి ఉండటాన్ని ఉదయం చూసిన స్థానికులు రాంబాబుకు సమాచారం అందించగా ఆయన రఘునాథపల్లికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై నరేశ్ సంఘటనా స్థలికి చేరుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా దుండగులు ఓ కారు, ద్విచక్రవాహనంపై వచ్చినట్లు సీసీ ఫుటేజీలో కనిపిస్తుంది.

ఇందిరమ్మ స్ఫూర్తితోనే ప్రజాపాలన

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



పాలకుర్తి టౌన్: ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



జనగామ రూరల్: నివాళులర్పిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, నాయకులు

పాలకుర్తి టౌన్: భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ స్ఫూర్తితో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో విజయోత్సవ సభ తరలిన బస్సులను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, గడ్డం యాకసోమయ్య, రాఘవరావు, యాకాంతరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఇందిర సేవలు మరువలేనివి

జనగామ రూరల్: దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువ లేనివని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్, పీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ రాజమౌళి, నర్సిరెడ్డి, కౌన్సిలర్ అనిత, జిల్లా మహిళ అధ్యక్షురాలు ఇందిర పాల్గొన్నారు.

బచ్చన్నపేట: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కట్కూర్ గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. చేర్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేతవెంకటాచారి, నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శిరీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గన్ను నర్సింహులు, సింగపురం వెంకటయ్య, సారంగపాణి, సతీశ్, సురేశ్ పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను ఎన్యుమరేటర్లు పారదర్శకంగా చేపట్టాలని ఘన్‌పూర్ ఆర్డీఓ వెంకన్న అన్నారు. మంగళవారం ఘన్‌పూర్‌లో ఆయన సర్వేను పరిశీలించారు. ఎంపీడీఓ విజయశ్రీ, కార్యదర్శి లింగయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన శ్రీరాములు

స్టేషన్‌ఘన్‌పూర్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఇటీవల నియామకమైన రాంబాబును స్టేషన్ ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీరాములు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నరహరి, వడ్లకొండ రవి, శ్రీకాంత్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి టౌన్: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించి, సంక్షేమ పథకాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని వికలాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పాలకుర్తి నియోజవర్గ ఇన్‌చార్జి పాలేపాక శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు దిండిగళ్ళ వెంకన్న, రాణి, రెడ్డినాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

తరిగొప్పుల: మండలంలోని జాలుబాయి తండా శివారులోని అమర్ ఫుడ్ క్షేత్రం జ్వాలా ముఖి దేవి, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ సమీపంలో ఈనెల 23వ తేదీన నిర్వహించే మండల మహాసభను విజయవంతం చేయాలని సేవాలాల్ సేనా మండల అధ్యక్షుడు అల్పతి నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రం ప్రధాన కూడలిలో మహాసభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. మహాసభకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.

రెండుకార్లు ధ్వంసం

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని సిరి కాటన్ జిన్నింగ్ మిల్లు వద్ద జాతీయ రహదారిపై నిర్లక్ష్యంగా పార్కింగ్ చేసిన లారీని ఒకే సారి రోడ్డెక్కించడంతో వెనకాల వచ్చిన రెండు కార్లు ఒకదాని కొకటి ఢీ కొని ధ్వంసమయ్యాయి. మంగళవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరి కాటన్ జిన్నింగ్ మిల్ వద్ద లారీ డ్రైవర్ ఇద్రిస్ జాతీయ రహదారిపై నిర్లక్ష్యం పార్కింగ్ చేశాడు. లారీని ఒకేసారి రోడ్డుపైకి తీసుకెళ్లడంతో వెనుకాల వచ్చిన రెండు కార్లు ఒక దాని కొకటి ఢీ కొని ధ్వంసమయ్యాయి. కారు యజమాని కొమ్ము రాజు ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ ఇద్రిస్‌తోపాటు, జిన్నింగ్ మిల్ వద్ద ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయిస్తున్న సిరి జిన్నింగ్ యజమానిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి

జనగామ రూరల్: మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మానోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందు నాయక్ అన్నారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపులో భాగంగా తహసీల్ వద్ద నిరసన తెలిపి డీటీ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల నిరసన



జనగామ రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అల్ పెన్షనర్స్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రోజు రామస్వామి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

బిల్లులు చెల్లించకుండా విజయోత్సవాలా?

చిల్పూరు: పెన్షనర్ల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా విజయోత్సవాలు ఎలా చేసుకుంటారని 2024 పెన్షనర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులుగా రిటైర్డ్ అయి 10 నెలలు గడుస్తున్నా పట్టించుకోకుండా విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు.

కార్మికుల హామీలు నెరవేర్చాలి

బచ్చన్నపేట: ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆటో కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు యాకూబ్ పాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. దివాకర్, రాజు, లక్ష్మణ్, కనుకయ్య, సురేష్, సిద్దులు, రవి, రమేష్, కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా అష్టదళ పాద పద్మారాధన

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం ఆలయ అభివృద్ధి శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి దంపతుల ఆధ్వర్యంలో అష్టదళ పాద పద్మారాధన నిర్వహించారు. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మాలను అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేదమంత్రాల స్వామి వారి ఎదుట ఉంచి పూజలు చేశారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె..

జనగామ రూరల్: విద్యుత్ వైరు తేగి పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలోని వెంకిర్యాలలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామంలోని కీర్తి శ్రీనుకు చెందిన గేదె వ్యవసాయ పొలం వద్ద గడ్డి మేస్తుండగా విద్యుత్ వైరు తెగడంతో షాక్‌కు గురై గేదె మృతి చెందింది. రూ.75వేల నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

వ్యక్తి మృతి

బచ్చన్నపేట: పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మంగళవారం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన అచ్చిని బీరయ్య (70) మద్యానికి బానిసై పనులకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ విషయమై బీరయ్యను భార్య కొమురవ్వ మందలించడంతో గడ్డి మందు తాగాడు. చికిత్స నిమిత్తం జనగామ ఆస్పత్రికి తరలించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. బీరయ్యకు భార్య, పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హమీద్ తెలిపారు.

నాణ్యమైన పంటకు గిట్టుబాటు ధర, బోనస్

జఫర్‌గఢ్: రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ కల్పిస్తున్న గిట్టుబాటు ధరతోపాటు బోనస్ పొందాలని ఏడీఏ వసంతసుగుణ సూచించారు. మండలంలోని తమ్మడపల్లి (జి)లో కొనుగోలు కేంద్రాన్ని ఏడీఏ వసంత సుగుణ మంగళవారం సందర్శించారు. ఏఈఓ ప్రశాంత్‌తోపాటు రైతులు పాల్గొన్నారు.

21న కంటి వైద్యశిబిరం

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్, శివునిపల్లి లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో హనుమకొండ శరత్ మాక్స్ విజన్ వారిచే ఘన్‌పూర్‌లో ఈనెల 21న కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు శివునిపల్లి క్లబ్ అధ్యక్షుడు దస్తగిరి ప్రకటనలో తెలిపారు.

మాన్‌సింగ్ తండాలో క్షేత్ర దినోత్సవం

తరిగొప్పుల: పత్తి సాగులో సమస్యలు.. సందేహాల నివృత్తికి మాన్‌సింగ్‌తండాలో నేడు క్షేత్ర దినోత్సవం నిర్వహించనున్నట్లు ఏరువాక కేంద్రం భువనగిరి జిల్లా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.

కార్తీక వనభోజనాలు



మొక్కులు చెల్లించుకున్న సభ్యులు

దేవరుప్పుల : మండల కేంద్రంలోని భ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయంలో వాసవీ వనిత సంఘం ఆధ్వర్యంలో సోమవారం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఆలయ పూజారి పెద్దాపురం వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో భ్రమరాంభిక అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకం, అన్నపూజలు చేసిన అనంతరం ఒడిబియ్యం పోశారు. బుక్కా అనంతలక్ష్మి, జయశ్రీ, రమ, జ్యోతి, మణిపూజ, సోమలక్ష్మి, భాగ్యలక్ష్మి, గీత, రాజేశ్వరి, మంజు, లత తదితరులు పాల్గొన్నారు.